


# మెడికల్ ఎంట్రన్స్‌లో డీఎంఏ కీర్తిపతాక

## డాక్టర్స్ అకాడమీ డైరెక్టర్లు భరణికుమార్, సతీష్



వనం నాగయ్య, కెరటం న్యూస్

రెండు రోజుల కిందట విడుదలైన నీట్ ఫలితాల్లో ఖమ్మం నగరానికి చెందిన డాక్టర్స్ మెడికల్ అకాడమీ విద్యార్థులు విజయదుందుబి మోగించారని ఆ సంస్థ డైరెక్టర్లు భరణికుమార్, సతీష్ తెలిపారు. తమ అకాడమీ విద్యార్థులు సాధించిన విజయాలను గుర్తుచేసుకుంటూ బుధవారం ఖమ్మంలో డీఎంఏ సక్సెస్ మీట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు గడిచిన ఎనిమిదేండ్లలో తమ సంస్థ అంచనాలకు మించి ఫలితాలు రాబట్టిందన్నారు. ప్రధానంగా నీట్‌లో వరుస విజయాలతో తమ విద్యార్థుల తిరుగులేని విజయాలను నమోదుచేస్తున్నారని అన్నారు. ప్రస్తుత ఫలితాల్లో తమ విద్యార్థులు గతేడాది ఖరారు చేసిన కటాఫ్ మార్కులతో పోల్చితే ఈ సంవత్సరం తమ సంస్థలో 380 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైన విద్యార్థులు సాధించిన మార్కులను సరిపోల్చితే దాదాపు 160 నుండి 172మంది వరకూ తమ విద్యార్థులు ప్రభుత్వ మెడికల్ సీట్లు సాధించే అవకాశం ఉందన్నారు. ఖమ్మం జిల్లాలోని మిగతా మెడికల్ అకాడమీలు, కాలేజీల ఫలితాలను మించి డాక్టర్స్ మెడికల్ అకాడమీ తిరుగులేని విజయాలను నమోదు చేస్తోందన్నారు. నీట్ పరీక్షలో ఇప్పటికే వరుసగా ప్రతీ ఏడాదీ తమ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించడానికి కారణం తమ సంస్థలోని నాణ్యమైన విద్య, ఆడ్వాన్స్‌డ్ కోర్సులు, నిపుణులైన అధ్యాపక బృందం నిరంతర విద్యాబోధన, అందరికన్నా వినూత్నమైన ఒరవడితో ఉత్తమ విద్యాబోధన అందించడంతోనే ఇది సాధ్యమైందన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని ఫలితాలు సాధించేందుకు కృషిచేస్తామని అన్నారు.

### వరుస విజయాలు డీఎంఏ కే సాధ్యం...

డాక్టర్స్ మెడికల్ అకాడమీ ఖమ్మంలో తమ విద్యార్థులు ప్రతీ ఏడాదీ అనుకున్నదానికి మించి ఫలితాలు సాధిస్తున్నారని సంస్థ డైరెక్టర్లు భరణికుమార్, సతీష్ అన్నారు. 2019లో 9 మంది ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సీటు సంపాదించగా, 2020లో 18మంది, 2021లో 49, 2022లో75, 2023లో 95 మంది విద్యార్థులు తమ సంస్థనుండి ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సీటు సంపాదించారని గుర్తుచేశారు. ఈ ఏడాది కూడా దాదాపు 160మందికి పైగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సీటు సంపాదించే అత్యుత్తమ ఫలితాలు సాధించారని డైరెక్టర్లు భరణికుమార్, సతీష్ తెలిపారు. బైపీసీ విద్యార్థులకు మేనేజ్‌మెంట్ ఫ్యాకల్టీగా ఉన్నారని తెలిపారు. ఏసీ క్లాసులు, ప్రత్యేకంగా క్లాసులు నిర్వహిస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని వారు తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సాటు సాధించే విద్యార్థులకు తమ సంస్థనుండి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కాలేజీలో స్వీట్లు పంచి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ ఉదయ్‌కుమార్, చిరంజీవి, అవినాష్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.